పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వద్దు

మొక్కలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

రాయికల్, సెప్టెంబర్ 12 : గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి సూచించారు. మండలంలోని ఒడ్డె లింగాపూర్, వస్తాపూర్, కట్కాపూర్, మైతాపూర్, అయోధ్య, రాజనగర్ గ్రామ పంచాయతీలను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో అలసత్వం చూపొద్దన్నారు. ప్రతి రోజూ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేయాలన్నారు. అమ్మ పాఠశాల పనుల పురోగతిని తెలుసుకున్నారు. పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మా, ఏఈ పీఆర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం

జగిత్యాల, సెప్టెంబర్ 12 : పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సంఘ భవన్‌లో టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతూ పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం టీ ఉద్యోగుల జేఏసీ అనుబంధ సంఘంగా కలిసికట్టుగా ఉద్యమిస్తామన్నారు. ఈ మేరకు పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరిఆశోక్ కుమార్ అధ్యక్షతన జిల్లా, మండల కమిటీలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పీసీ హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాశ్‌రావు, ఎండీ యాకూబ్, విఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బీ రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్‌పల్లి అధ్యక్షుడు గంగాధర్, ధర్మపురి అధ్యక్షుడు గంగాధర్, మల్యాల అధ్యక్షుడు యాకూబ్, దేవేందర్ రావు, నారాయణ, మురళీధర్, కరుణ, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఆరు గ్రామాల్లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ


కోరుట్ల రూరల్ : కల్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 12 : కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాగులపేట, గుంలాపూర్, మోహన్‌రావుపేట, చిన్నమెట్‌పల్లి, పైడిమడుగు, అయిలాపూర్ గ్రామాల్లోని 9 మందికి కల్యాణ లక్ష్మి మంజూరయ్యాయి. కాగా, వారి ఇంటింటికీ వెళ్లి చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయన్నారు. అయిలాపూర్‌లోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావు నిధుల నుంచి రూ.7 లక్షల మంజూరు చేయించి, ప్రొసీడింగ్ పత్రాలను పాఠశాల కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు అందుబాటులో ఉండి వైద్య సేవ లందించాలన్నారు. వైద్యసిబ్బంది ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మాజీ ఎంపీపీ తోట నారాయణ, ఉపాధ్యక్షుడు గట్ల అనంతస్వామి, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావు, సహకార సంఘాల అధ్యక్షుడు సింగిరెడ్డి నర్సారెడ్డి, బండి భూమయ్య, అయిల్‌నేని జగన్‌మోహన్‌రావు, నాయకులు పిడుగు సందయ్య, నరేశ్, రాజనర్సయ్య, సంజీవ్, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, గిడిగొప్పుల గోపాల్, రాజన్న, ముత్తయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

మెట్‌పల్లి రూరల్ : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. గురువారం మండలంలోని వెల్లుల్ల జడ్పీహెచ్ఎస్ క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకోవడంతో పాటు వారితో కబడ్డీ ఆడి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, హెచ్ఎం రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కట్లకుంటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మేడిపల్లి, సెప్టెంబర్ 12 : మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన మాదాసు గంగారాజంకు రూ. 40 వేల 5 వందలు, కొడిమెల నర్సయ్యకు రూ. 28 వేల 5 వందలు, తుమ్మనపల్లి సత్యనారాయణకు రూ.18 వేలు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రి కల్వకుంట తారకరామరావు, మాజీ జడ్పీ ఉపాధ్యక్షుడు వీ హరిచరణ్‌రావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, కేడీసీసీ డైరెక్టర్ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి, నాయకులు నూతిపెల్లి చిన్న భూమయ్య, అశోక్‌రాజ్, మూగల నరేందర్, శ్రీరాముల సురేశ్, లింబాద్రి, కొప్పుల భూమయ్య, బక్కసెట్టి రాజరెడ్డి, రొండి నరేశ్ పాల్గొన్నారు.

బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

గొల్లపల్లి, సెప్టెంబర్ 12 : గర్భిణులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జానకి సూచించారు. గురువారం మండలంలోని దమ్మన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషక మాసం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలన్నారు. రక్తహీనతపై పలు సూచనలు చేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 12: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మాతా, శిశు సంరక్షణ అధికారి జైపాల్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల మండలంలోని తిప్పన్న పేట, గోపాల్‌రావు పేట గ్రామాల్లో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మందులు పంపిణీ చేశారు.

బతికపల్లిలో వైద్య శిబిరం ..

పెగడపల్లి : మండలంలోని బతికపల్లిలో మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారి నరేశ్ ఆధ్వర్యంలో పలు సీజనల్ వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. వైద్యుడు రాకేశ్ ఉన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

కోరుట్ల, సెప్టెంబర్ 12: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లేటిక్స్ ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. చివరి రోజు జరిగిన అథ్లెటిక్ క్రీడా పోటీల్లో అండర్ -14 విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో అభినేష్ ప్రథమ స్థానంలో, రాందేవ్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు ఎస్‌జీఎఫ్ కన్వీనర్ అశోక్ తెలిపారు. బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో శరణ్య, ద్వితీయ స్థానం గంగజల, 200 మీటర్ల విభాగంలో బాలికల్లో శ్రీనిధి ప్రథమ స్థానం, మాద్యా ఫిర్దోస్ ద్వితీయ స్థానం, బాలురలో ప్రథమ స్థానంలో అభిలాష్, ద్వితీయ స్థానంలో జితేష్, 400 మీటర్ల పరుగు పందెం బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో శరణ్య, ద్వితీయ స్థానంలో శ్రీనిధి, బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో సుశాంత్, ద్వితీయ స్థానంలో అబ్దుల్ ఇన్మాద్, 100 మీటర్ల బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో అఫ్రా భార్నమ్, ద్వితీయ స్థానంలో గంగా, బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో అర్షాద్, ద్వితీయ స్థానంలో అభిషేక్ విజేతలుగా నిలిచినట్లు కన్వీనర్ పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఇక్కడ పీడీలు విజయ్, శ్రీనివాస్, అజమ్, శ్రీలత, గీతా, శంకర్ ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ పోటీల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, సెప్టెంబర్ 12: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీల్లో కోరుట్ల పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో జరిగిన 17 ఏళ్లలోపు బాలికల విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో మానస ప్రతిభ చూపి గోల్డ్ మెడల్, 14 ఏళ్ల బాలుర విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో గీతేష్ సోనీ సిల్వర్ మెడల్ సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గుజ్జేటి వెంకటేశ్ తెలిపారు. ప్రతిభ చూపిన వారిని పీఈటీ శంకర్, అధ్యాపకులు అభినందించారు.

గంగాధర్‌కు ఆత్మీయ సన్మానం..

మారుతీనగర్, సెప్టెంబర్ 12 : పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాలీబాల్ టీం సభ్యుడు ఫిజికల్ డైరెక్టర్ ఆల్‌రౌండర్ గంగాధర్‌ను గురువారం ఆత్మీయ సన్మానం చేశారు. 2014లో ప్రారంభించిన ఈ వాలీబాల్ టీం నేటితో పదేళ్లు ముగిసిన నేపథ్యంలో క్రీడాకారులు దశాబ్ది సందర్భంగా నూతన వాలీబాల్ నెట్, జర్కిన్లతో కేక్‌కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. పదేళ్లుగా వాలీబాల్ క్రీడల్లో మెలికలను తెలియజేస్తూ ఫిజికల్ ఫిట్‌నెస్‌కు సహకరిస్తున్న ఫిజికల్ డైరెక్టర్‌కు మార్నింగ్ వాలీబాల్ టీం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మార్నింగ్ టీం సభ్యులు అమర్‌నాథ్, నిఖిల్, బారీబాయ్, మహేశ్, జీవన్, శ్రీనివాస్, రాజేశ్, సుధీర్, దిలీప్, నలీశ్, క్రిష్ణ, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రోగులకు లయన్స్‌క్లబ్ చేయూత

మారుతీనగర్, సెప్టెంబర్ 12 : పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు చేయూతనందిస్తున్నారు. ఇటీవల రేకుర్తి కంటి ఆసుపత్రికి కంటి వైద్యులు రెఫర్ చేయగా, ఉచిత బస్సును ఏర్పాటు చేశారు. గురువారం 40 మందికి కంటి ఆపరేషన్లు చేయించుకొన్న వారు పట్టణానికి వచ్చిన వారు లయన్స్‌క్లబ్ సేవలను అభినందిస్తూ, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, రాజేశ్, వేణుగోపాల్, శివకుమార్, రాజేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొడిమ్యాల మెడికల్‌హాల్‌లో అగ్నిప్రమాదం

మల్యాల(కొడిమ్యాల), సెప్టెంబర్ 12 : కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రమేశ్ మెడికల్ దుకాణంలో బుధవారం రాత్రి అగ్నిప్రమాదమైనట్లు ఎస్ఐ సందీప్ గురువారం తెలిపారు. ఇంటి యజమాని కసాడి లత ఇచ్చిన ఫిర్యాదే మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులకు శిక్షణ కార్యక్రమం

జగిత్యాల, సెప్టెంబర్ 12 : జిల్లాలోని పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పరిశోధన స్థానంలో బాక్టీరియా, ఆకు ఎండు తెగులు, కాండం తొలుచు పురుగు నిర్ధారణ, యాజమాన్యం అంశంపై రైతులకు శాస్త్రవేత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ అందించారు. వరి పంటల్లో ప్రస్తుతం ఆకు ఎండు తెగులు, కాండం తొలుచు పురుగుతో కలిగే నష్టాలను రైతులకు వివరించారు. అల్లీపూర్, వెల్దుర్తి, గుల్లపేట రైతులు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

రెండో రోజూ మండల క్రీడా పోటీలు

రాయికల్, సెప్టెంబర్ 12: రాయికల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండలస్థాయి క్రీడాపోటీలు గురువారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా బాలురకు కబడ్డీ, వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహించగా, వివిధ గ్రామాలకు చెందిన 18 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధిస్తారని మండల విద్యాధికారి గంగాధర్ తెలిపారు. అలాగే క్రీడా పోటీల్లో జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు ప్రతిభ చూపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో 22 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణ తెలిపారు.

మండలస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

మల్యాల(కొడిమ్యాల), సెప్టెంబర్ 12 : మండల స్థాయి క్రీడా పోటీలకు అండర్-17 విభాగంలో కబడ్డీలో కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని జ్యోతి ఎంకైనట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు తెలిపారు. కాగా, గురువారం విద్యార్థినిని అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 12 : పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మండలంలోని వంజరిపల్లి గ్రామం ఎల్లయ్యపల్లిలో యాదవ సంఘం ఆవరణలో బోర్ మోటర్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. అంతకు ముందు వంజరిపల్లి గ్రామ యాదవ సంఘం నాయకులు పంతులు రాజయ్య భార్య లస్మవ్వ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా, వారిని పరామర్శించి,. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంజరిపల్లి గ్రామంలో రోడ్డు, ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరోజన మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కుడుకల లక్ష్మణ్, పాపునుక రవి, మాజీ ఉప సర్పంచ్ హరీశ్, నాయకులు కొమురయ్య, మల్లయ్య, తిరుపతి, రాజం, మల్లేశ్, గంగారాం, రాములు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే మొదటి ఎస్సీ పంచాయతీగా ఇందిరానగర్‌కాలనీ

సారంగాపూర్ : రాష్ట్రంలోనే మొదటి ఎస్సీ పంచాయతీగా ఇందిరానగర్‌కాలనీ నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. బీర్పూర్ మండలం నర్సింహులపల్లి పంచాయతీ అనుబంధ గ్రామం ఇందిరానగర్ ప్రజలు నూతన పంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన సందర్భంగా ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటి నూతన ఎస్సీ పంచాయతీ ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా సభ్యుడు రాంచందర్ రావు, మాజీ ఎంపీటీసీలు నారపాకా రమారమేశ్, సుషీన్, సతీశ్, నారాయణ, రవి, సుధాకర్, రాజన్న, బొగ సత్తన్న, నర్సయ్య, పుడూరిరాజుకుమర్, రాజేందర్, గంగన్న, దేవయ్య, సతీష్, నరేశ్, రాజేశం, మూర్తి పాల్గొన్నారు.

కొప్పలను మర్చిపోలేదు

- మోస పోయామని భాదపడుతున్నారు
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్‌గౌడ్

మాట్లాడుతున్న రాంచందర్‌గౌడ్

వెల్గటూర్, సెప్టెంబర్ 12 : ధర్మపురి నియోజకవర్గ ప్రజలు కొప్పుల ఈశ్వర్‌ను మర్చి పోలేదు, మోసపోయామని బాధపడుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చల్లూరి రాంచందర్ గౌడ్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ నాయకుల విలేకరుల సమావేశం నిర్వహించగా, ఆయన మాట్లాడారు. 25 ఏండ్ల తన రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా, ప్రభుత్వ చీఫ్‌విఫ్‌గా, మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ మచ్చలేని నాయకునిగా కొనసాగాడన్నారు. అలాంటి వ్యక్తిపై స్థాయిని మరిచి ఎకవచనంతో మండలస్థాయి నాయకులు విమర్శించడం సరికాదన్నారు. అభివృద్ధిలో తమను మరిపించేలా పని చేసి, ప్రజల వద్ద నుంచి మెప్పు పొందాలని గుర్తుజేశారు. అధికారంలో ఉన్నామని అహంకారంతో మాట్లాడితే అది ఎవ్వరికి శాశ్వతం కాదు, ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. పార్టీ సీనియర్ నాయకులు మూగల సత్యం మాట్లాడుతూ అబద్దాల హామీలతో మోసపోయిన ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇస్తే ఆర్భాటాలు చేయడం కాదు, గ్రామాల్లో ఉన్న పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారికి సరియైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జుపాక కుమార్, నాయకులు రాజమ్మ, పెద్దూరి భరత్‌కుమార్, కునమల్ల లింగయ్య, కొప్పుల సురేశ్, కుశనపల్లి రవి, బందెల నర్సయ్య, మేర్గు అశోక్, భాలసాని సత్యం, ద్యావనపల్లి రాజయ్య, ఎర్రం తిరుపతి, మిరాల రమేశ్, పరిష కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేటేజీపై క్లారిటీ ఇవ్వాలి

జగిత్యాల, సెప్టెంబర్ 12 : రాష్ట్ర ప్రభుత్వం 1271 ల్యాబ్ టెక్నిషియన్ పోస్టులకు నోటిఫికేషన్ వేసిందని నోటిఫికేషన్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేటేజీపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని తెలంగాణ ఎన్ హెచ్ఎం ల్యాబ్ టెక్నీషియన్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వ లక్ష్మిరెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాలలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏఎన్ఎంలకు సంబంధించిన నోటిఫికేషన్‌లో వేటేజీ మార్కులు 30 మార్కులు ఇవ్వగా, దానికి సమాన క్యాడర్ అయిన ల్యాబ్ టెక్నిషియన్ల నోటిఫికేషన్‌లో మాత్రం 20 మార్కులు వేయడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నోటిఫికేషన్లు పరిశీలించి, వేటేజీ ఇవ్వాలని లక్ష్మీరెడ్డి డిమాండ్ చేశారు. లేకుంటే నోటిఫికేషన్‌పై కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

పెండింగ్ డీఏలను మంజూరు చేయాలి

జగిత్యాల, సెప్టెంబర్ 12 : రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ కరువు భత్యాలను మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు. గురువారం జగిత్యాల రూరల్ మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు చేయించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇప్పటివరకు ప్రభుత్వం ఐదు డీఏలను పెండింగ్లో ఉన్నాయని వెంటనే వాటిని మంజూరు చేయాలన్నారు. జిల్లా బాధ్యులు మహిపాల్ రెడ్డి, జివి రామకృష్ణ, కొలుముల శ్రీనివాసు, చిక్కుల రమేశ్, జంగిలి గంగాధర్, సాయిని శ్రీనివాస్, మధు, మునిందర్, నాగమల్ల రమేశ్, రజినీకాంత్, రాజేశ్వర్ రావు, కస్తూరి శ్రీధర్, జున్ను శ్రీనివాస్, మూర్తి పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతుల ఊపిరి తీస్తుంది

జగిత్యాల, సెప్టెంబర్ 12 : ఊపిరి పోయాల్సిన ప్రభుత్వం, రైతుల ఊపిరి తీస్తోందని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి అన్నారు. రుణమాఫీ జరుగక ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన కథలాపూర్ మండల భూషణ్ రావుపేట్ గ్రామానికి చెందిన రైతుసాగర్ రెడ్డిని జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా లోక బాపు రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ జరుగక కథలాపూర్ మండల భూషణ్ రావుపేట్ గ్రామానికి చెందిన సాగర్ రెడ్డి రైతు ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. కథలాపూర్ మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ కొండా ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జావిడి ప్రతాప్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ ఇంటిపై దాడి అమానవీయం

జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, సెప్టెంబర్ 12 : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాల దాడిని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ఖండించారు. ప్రజాపాలన అంటే ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడి చేయడమా..? మొన్న సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయంపై దాడి, గురువారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడి గర్హనీయమన్నారు. తెలంగాణలో ఎమ్మెల్యేలకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఎంటి...? బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపైన కాంగ్రెస్ గుండాలు చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు తెలంగాణలో కొనసాగాలని బీఆర్ఎస్ కోరుకుంటుందన్నారు. ప్రభుత్వం పోలీసు యంత్రాంగం పూర్తిగా బాధ్యత మరిచి పనిచేస్తున్నారని, భవిష్యత్‌లో ఆ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

గుడుంబా, బెల్లం పానకం ధ్వంసం

జగిత్యాల, సెప్టెంబర్ 12 : జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా మార్చడానికి ఉన్నతాధికారుల సూచనల మేరకు.. గురువారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. కరీంనగర్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, అసిస్టెంట్ కమిషనర్ వరప్రసాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి ఏ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లాలోని మూడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎక్సైజ్ సిబ్బంది, సివిల్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. రాయికల్ మండలంలోని శివనాయక్ తండా, అలియానాయక్ తండా, లాలియానాయక్ తండా, రాజ్‌నగర్ తండా, గాంధీ తండాలో దాడులు నిర్వహించగా, 8 లీటర్ల గుడుంబా, 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అధికారులు జరిపిన దాడుల్లో 5 కేసులు నమోదు చేశారన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు రాజమౌళి, వినోద్ రాథోడ్, మహేందర్ సింగ్, లక్ష్మణ్‌కుమార్, మాజీద్, మేఘుమాల, రాయికల్ సివిల్ ఎస్సై అశోక్ పాల్గొన్నారు.

పైడిమడుగులో ఇసుక రీచ్ ఏర్పాటు

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 12 : మండలంలోని పైడిమడుగులో ఇసుక రీచ్ సరఫరా పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ చిట్యాల కిషన్ గురువారం తెలిపారు. ఈ మేరకు కమర్షియల్ ట్రాక్టర్ యజమానులు మీ సేవలో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని అనుమతితో ఇసుకను రవాణా చేసుకోవచ్చన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక..

సారంగాపూర్, సెప్టెంబర్ 12: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సీహెచ్ మైథిలి, జీ రుచిత రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో జట్టుకు ఎంపికైనట్టుగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రవీందర్ తెలిపారు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు. వీరి ఎంపికపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

టీబీ, హెచ్